




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 82 | ఆదివారం 23-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

**ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు**

**సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి**

**ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి**

**చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు**

4 లో..



చెన్నై,మార్చి22: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్



తొలి సమయం గజ్వేల్,మార్చి22

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నాం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

**తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం**

**ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు**

**న్యూఢిల్లీ,మార్చి22:**
మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవు తున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బంది లెదుర్కొం టున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు



పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివే టీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమ తుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

**తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు**



**న్యూఢిల్లీ,మార్చి22:** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది.

# నెలరోజులైనా మృతుల వెలికితీత ఏదీ

**ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై హరీష్ వ్యాఖ్య**



**తొలి సమయం హైదరాబాద్,మార్చి22:**
ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తున్నా వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేక పోయారని విమర్శించారు. పొట్ట కూటి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోం దన్నారు. వెలికితీతలో ఎందుకింత జాప్యం జరుగుతోంది. దీనిలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని అన్నారు. ఈ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర వేదనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి. సొరంగంలో చిక్కుకుపోయిన మిగతా కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

# మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్




**తొలి సమయం హైదరాబాద్,మార్చి22:**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

**నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం**

**రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం**



**తొలి సమయం హైదరాబాద్,మార్చి22:**
దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లుచేస్తామని తెలిపారు.

# దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు

**నాగపూర్ అల్లర్లపై సమీక్షలో సిఎం ఫడ్నవీస్ వెల్లడి**

**ముంబై,మార్చి22:**
మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4-4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు. అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# భారత దేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది

**పి డి యస్ యూ, పి వై ఎల్**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు మార్చి 21**
భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు.పి డి యస్ యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు పట్టణంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంపాటి పృథ్వీ, వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు మంగయ్య, పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి, పార్థసారథి,పట్టణ కోశాధికారి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం మార్చి 21**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలోని ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ కు కురాన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, ఏపీ ఆర్వో అజ్గర్ హుస్సేన్ మరియు అన్ని శాఖల ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ దావత్ ఏర్పాటు చేసిన మజీద్ ధాత హమ్జాద్






**తొలి సమయం తొర్రూరు మార్చి 22**
పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో మసీదు కట్టించిన దాత అంజద్ భాయ్ ఈరోజు చిట్యాల గ్రామం ముస్లింలకు ఘనంగా ఇస్తారు దావత్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు పరమ పవిత్రమైన మాసం రంజాన్ ముస్లిం సోదరులు రంజాన్ నెలలో ఉపవాసం ఉంటారు ఇలా రంజాన్ పరమ పవిత్రమైన మాసంగా ముస్లిం సోదరులు భావిస్తారు ఇస్లామిక్ క్యాలెండర్ లో రంజాన్ అనేది 9వ నెల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు దీన్ని అత్యంత ముఖ్యమైన నెలగా పరిగరిస్తారు ఈ నెలలో ప్రతిరోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు ఆహారం పానీయం అన్నింటికీ దూరంగా ఉంటారు ఈ పవిత్ర మాసంలో ఆధ్యాత్మిక నెల రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం అనేది ముస్లిం సోదరులకు తప్పనిసరి ఆరాధన ఉపవాసం అనేవి అల్లాకు భక్తులకు చేరగా చేసే మార్గం చెప్పుకుంటారు రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడానికి ఇంకా అనేక కారణాలు వివరిస్తారు రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం అనేది అల్లా పట్ల భక్తిని చూపించే ఒక మార్గం అల్లా వారికి ఇచ్చిన ఆనందకరమైన జీవితానికి కృతజ్ఞతలు వ్యక్తపరిచే మార్గంగా కూడా చెప్పుకుంటారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం వల్ల ఆకలి దాహంపై నియంత్రణ వస్తుంది. తినడానికి తాగడానికి తగినంత సౌకర్యాలు లేని వారికి కష్టాలను కూడా మీరు అర్థం చేసుకోవచ్చు దీని వల్ల దానధర్మాలు చేయాలన్న ఆలోచన కూడా వస్తుంది ఇట్టి కార్యక్రమంలో చిట్యాల గ్రామ మసీదు కమిటీ సభ్యులు ఎండి ఇమామ్ ఎండి అక్బర్ ఎండి యాకూబ్ సలీం నవీన్ మొగోల్ సాబ్ కైర్ పాషా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీం ఇత్తా దావత్ లో పాల్గొన్నారు

# తల్లితో ఎఫైర్ పెట్టుకుని కూతురికి కడుపు చేసిన బాబాయ్

**అమ్మ హాస్పిటల్ తొర్రూరు నందు మైనర్ బాలికకు అబార్షన్ చేసిన వైనం**



**తొలి సమయం తొర్రూరు మార్చి 22**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో శనివారం అబార్షన్ కేసు విచారణలో దారుణాలు వెలుగు చూశాయి. నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో కొన్నాళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.. భార్య తన కూతురితో కలిసి భువనగిరి జిల్లా ఘట్కేసర్ ప్రాంతంలో నివాసముంటోంది తల్లిని వలలో వేసుకుని.. మైనర్ బాలికకు కడుపు చేసిన దుర్మార్గుడు వరుసకు మరిదయ్యే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించి.. సొంత కూతురిని ఆ దుర్మార్గుడి కామాగ్నికి బలి చేసిన తల్లిఈ క్రమంలోనే ఆమెకు మరిది వరుసయ్యే రాము అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది.. తల్లిని వలలో వేసుకున్న దుర్మార్గుడు ఈడుకొచ్చిన కూతురి కన్నేశాడు. తల్లి ప్రోద్బలంతో దుర్మార్గుడు పలుమార్లు అత్యాచారం చేయడంతో గర్భం దాల్చిన బాలిక ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సదరు బాలిక కొద్దిరోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. ఈ విషయం గుట్టు చప్పుడు కాకుండా తొర్రూరులోని అమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో బాలికకు అబార్షన్ నిర్వహించారు. బాలికకు అబార్షన్ జరిగిన విషయం చైల్డ్ లైన్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో తల్లి, ఆమె ప్రియుడి దారుణాలు వెలుగులోకి వచ్చాయి. అబార్షన్ నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యంపై, బాలికపై పలుమార్లు అత్యాచారానికి ఒడిగట్టిన రాము, అందుకు సహకరించిన బాలిక తల్లిపై అత్యాచారం, పోక్సో కేసులను నమోదు చేసిన పోలీసులు

# ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో త్రిముఖ పోటీ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు మార్చి 22**



తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాలనుసారం ఇల్లందు కోర్టు నందు 2025-26 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు నామినేషన్లు దాఖలైనవి.ముఖ్యంగాబార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొన్నది. అధ్యక్ష పదవికి నామినేషన్లు వేసిన వారిలో బి. రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ రేసులో ఉన్నారు, ప్రధాన కార్యదర్శి పోటీకి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ దొర , నామినేషన్లు దాఖలు చేసి రేసులో ఉన్నారు, కోశాధికారికి పోటీకి మూడు వినోద్,సపవత్ బన్సీలాల్, నామినేషన్లు వేసి రేసులో ఉన్నారు. వీరి భవితవ్యం ఈనెల 27న జరగబోయే బార్ ఎన్నికల్లో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా ఎస్. కే. యం డి కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం50 మంది లాయర్లు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్.చెన్నకేశవరావు ,దంతాల ఆనంద్ వ్యవహరిస్తున్నారు.

# బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం మార్చి 22**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ విధులు నిర్వర్తించే సిబ్బందితో ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఉన్నతాధికారుల సూచనల ను పాటిస్తూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీనివాస్ మరియు ఐటీ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలి

**ఇసుక దొంగలకు సీఎం ఆఫీస్ అడ్డా**

**ఇసుక అక్రమ రవాణాకు సీఎం ఆఫీస్ నుండి ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిరసన**

**ఇసుక దొంగలపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/మణుగూరు మార్చి 22**
తెలంగాణ ప్రభుత్వం సృష్టించిన ఇసుక కొరతతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులకు సోయి లేకుండా పోయిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మణుగూరు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం బీ.ఆర్.అంబెడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ%ొ% ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఒకవైపు అక్రమ ఇసుకపై కొరడా జూలిపిస్తానని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి%ొ% అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానికులు చిన్న పని చేసుకోవాలన్న ఇసుక కొరతతో నాన అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలుబుచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కార్యాలయాన్ని అడ్డాగా చేసుకొని అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నారని రేగ మండిపడ్డారు. తక్షణమే స్థానిక అవసరాలకు ఉచిత ఇసుకను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోషం నరసింహారావు, మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, నాయకులు అడపా అప్పారావు, యాదగిరి గౌడ్, మండల యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ అఫ్జల్ బియబాని దర్గాలో ఇఫ్తార్ విందు

**తొలి సమయం వరంగల్ మార్చ్ 22**
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ షా గులామ్ అఫ్జల్ బియబాని (ఖుస్రు పాషా), ఇతర ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర ప్రముఖులతోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను ఆచరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని కులమతాలు కలిసిమెలిసి సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ



రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈ. వి. శ్రీనివాస్ రావు,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, అజీజ్ మీర్జా, రహీమునిస బేగం తదితరులతోపాటు వివిధ సంఘాల నాయకులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బాలికా సంరక్షణకు సమాజంలో మార్పు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**తొలి సమయం వరంగల్ మార్చ్ 22**
జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ వద్ద సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా అంబేద్కర్ జంక్షన్, నక్కలగుట్ట, కాళోజీ జంక్షన్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంది. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, మహిళా పోలీసులకు అభినందనలు తెలియజేశారు. బాలికా సంరక్షణ పై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలిక సంరక్షణకు సంబంధించి మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలిక సంరక్షణ కార్యక్రమాలను సమాజంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహిళా పోలీసులు మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బాలికా సంరక్షణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డెమో అశోక్ రెడ్డి ,మహిళా పోలీస్ షీ టీమ్,భరోసా ఇన్స్పెక్టర్లు సుజాత, సువర్ణ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, సిడీపీవో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, మెప్మా అధికారి రాజేష్ గౌడ్, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ కళ్యాణి, బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత విభాగం, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాలు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

### 23 భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని జయప్రదం చేయండి

### - PDSUనూతన డివిజన్ కమిటీ ఎంపిక - PDSU రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం మార్చి 22**
భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం సాయి డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ జీవిత పాఠ్యాంశాన్ని మరణ సందేశాన్ని విద్యార్థుల్లో కి తీసుకొని వెళ్లేందుకు పి డి యస్ యూ ఆధ్వర్యంలో బునిగల శివప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రమాణస్వీకారం చేయించారు.

**భద్రాచలం నూతన డివిజన్ కమిటీ ఎన్నిక**

1 .మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కార్యదర్శి.
2 . గండుగుల రామ్ చరణ్ డివిజన్ అధ్యక్షుడు.
3 . %వీ%.భూమిక డివిజన్ సహాయ కార్యదర్శి
4. %ఖ%. అక్షయ్ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షుడు
5. పండు కోశాధికారి

**సభ్యులు**

1. సరయు 2. నాజీనా 3. మౌనిక 4 రజిన 5. నవీన్ 6 సంజు
7. హేమంత్ ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ పనులకు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 22**
జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు పని కోరే ప్రతి ఒక్కరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి గాను, పని కొరకు చూసే ప్రతి కూలి హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ 23-03-2025 నుండి 29-03-2025 వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి



చేసేందుకు మరియు ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ప్రతి వ్యవసాయ భూమిలో ఫామ్ పౌండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పోక్సో బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు జమ



**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 22:**
భరోసా సెంటర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ సమీక్షించారు వారి సేవల పై నిషిత పరిశీలన చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చొరవ తో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ. 20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం చేయడం జరిగింది అన్నారు. ఈ పరిహారం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పి ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాయిదా పడకుండా వెంటనే విడుదల చేయించారు.ఈ..విషయంలో కృషి చేసిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్యను ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ప్రత్యేకంగా అభినందించారు

**పరిహార పంపిణీ వివరాలు:**
ఎఫ్ ఐ ఆర్ దశలో: 50 మంది బాధితులకు రూ. 12,50,000
చార్జ్‌షీట్ దశలో: 23 మంది బాధితులకు రూ. 5,75,000
తీర్పు (జడ్జిమెంట్) దశలో: 5 మంది బాధితులకు రూ. 2,50,000 జమ చేసారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం వారు జ్యోష్ణ, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక, ఎస్బీ సిఐ చంద్రమౌళి, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ఎస్ఐ దీపిక, షీటీంఎస్ఐ సునంద సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

### కమ్యూనిటీ కోఆర్డినేటర్ జి రమణమ్మ



**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 22**
దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో గల మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించారు. వారు బ్యాంకు ద్వారా తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించిన విధానాన్ని బట్టి వడ్డీ డబ్బులు తిరిగి వారి సంఘాల ఖాతాలలోప్రభుత్వం వేయడంజరిగిందని కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిసి రమణమ్మ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో సీసీలు మరియు వివోఏలు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలకు సంఘం వారిగా వచ్చిన వి ఎల్ ఆర్ డబ్బుల వివరాలు వివరించడం జరిగినది.

# వరంగల్. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**తొలి సమయం వరంగల్ మార్చ్ 22**



వరంగల్ ములుగు రోడ్ లోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్లో మీడియా తొ మాట్లాడుతూ. ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లు ముస్లిం సమాజాం యొక్క మతపరమైన వ్యవహారాలు. మరియు ముస్లిం ఆస్తుల పై స్వయంప్రతిపతిని దెబ్బ తీసే ప్రమాదం ఉందని అన్నారు.ఈ బిల్లు వెంటనే కెంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్. చెసారు. కానీ పక్షంలో వక్ఫ్ బోర్డు కమిటీతో కలిసి పెద్ద సంఖ్యలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ..ఈ సమావేశంలో అధ్యక్షుడు అబ్దుల్ సుభాన్..మొహద్ మొయినుద్దిన్. కన్వీనర్.. అబ్దుల్ కుదుస్.ప్రధాన. కార్యదర్శి అబ్జల్. ప్రెసిడెంట్ మున్నాభాయ్. వర్కింగ్ ప్రెసిడెంట్.మాజిద్ ఫరీద్. జాయిన్ సెక్రటరీ. మహమూద్. ఎండి. ఆరిఫ్ హుస్సేన్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా అజీ మోద్దిన్. డాక్టర్ సిడ్ హబీబ్.అబిద్ హుస్సామ్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం మార్చి 21**




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం వేపలగడ్డ, సుజాతనగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ మరియు సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్యూలా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

**ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు**
**సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి**
**ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి**
**చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు**



చెన్నై,మార్చి22: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో్ కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది..

## దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

### ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

**అమరావతి,మార్చి22** డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.. గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది.. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటు-లో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటున్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.

# డాక్టరేట్‌ను అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ - వాంకుడోతు గోపీనాథ్**

**అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ గారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందజేత**



**తొలిసమయం గూడూరు ప్రతినిధి ఏజాజ్ అలీ**

ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ - వాంకుడోతు గోపీనాథ్ శనివారం భారత దేశ రాజధాని ఢిల్లీలో హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ,మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించి నేడు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత వాంకుడోత్ గోపీనాథ్ కు సామాజిక సేవా మరియు విద్యారంగంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషను ఏర్పాటు చేసుకొని తన బాధ్యతగా తన వంతు సామాజిక సేవ చేస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ ను గుర్తించి హర్యాన రాష్ట్రానికి చెందినటువంటి మ్యాజిక్ అండ్ ఆర్ట్ ఆర్ట్ యూనివర్సిటీ వారు నేడు భారత దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ గారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఢిల్లీ నుండి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ నేను చేస్తున్న చిన్న చిన్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఎక్కడో మారుమూల ప్రాంతమైన ఏపూరు గ్రామంలో జన్మించిన నేను ఢిల్లీ స్థాయిలో అత్యున్నత గౌరవం దక్కిందని నేటి నుండి డాక్టర్ గోపీనాథ్ గా పిలువబడుతున్నందుకు ఆనందంగా ఉందని చెప్పారు దీనిని స్ఫూర్తిని తీసుకొని ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు తోచిన రీతిలో చేస్తానని అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నట్టు సామాజిక స్పృహ లేని వ్యక్తి ఎంత విజ్ఞానవంతులైన అజ్ఞానితో సమానమని మాటలను ఆదర్శంగా తీసుకొని తన జీవితం కొనసాగుతుందని అన్నారు. నేను చేస్తున్న కార్యక్రమాలతో 100 మంది కాకుండా నావల్ల ఒక్కరి జీవితాల్లోనైనా మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ అధికారులు,వార్డెన్ వివేక్ (మున్నా) తదితరులు పాల్గొన్నారు.








TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101